కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 16, సెప్టెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



2లో

వైద్య ఆరోగ్య రంగంలో మానవ వనరుల..

# కొరత ఉండొద్దు

## రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి హరీశ్‌రావు





**ఖమ్మం, కెరటం న్యూస్**

వైద్య, ఆరోగ్య రంగంలో మానవ వనరుల కొరత తీర్చాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం జిల్లాల్లో ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ఏర్పాటు చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య మంత్రి మాట్లాడుతూ, 5 ఎకరాల్లో రూ. 25 కోట్లతో నర్సింగ్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు, ఒక్క సంవత్సరం లోనే పూర్తిచేసి అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. స్టాఫ్ నర్సులు అంటే ఆసుపత్రుల్లో ఎక్కువగా కేరళ రాష్ట్రం నుండే ఉండేవారని, రాష్ట్రంలో కావాల్సిన మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది వుండే వారు కారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇది గ్రహించి, ప్రతి జిల్లాలో మెడికల్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటుచేసిందని ఆయన అన్నారు. త్వరలో జిల్లాలో బిఎస్సి పారా మెడికల్ కళాశాల



2లో

## తెలంగాణ రాష్ట్రం

# మీ జాగీరు కాదు

గుర్తుంచుకో హరీష్ రావ్
మీకు ఖమ్మం ప్రజల గురించి పూర్తిగా తెలియదు...
ముదిగొండలో మీడియాతో
సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఫైర్

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురంలో మీడియా సమావేశంలో సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇది ఖమ్మం ప్రజల జిల్లా, దొరల జిల్లా కాదని ఎద్దేవా చేశారు. హరీష్ రావు జాగిరి కాదు, కేసీఆర్ జాగిరి అంతకన్నా కాదని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఇక్కడ ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య రాష్ట్రమని స్పష్టం చేశారు. మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఇక్కడ ప్రజలను ఉద్దేశించి మిగతా రాజకీయ పార్టీల గురించి మాట్లాడటం సరైనది కాదని హితవు పలికారు. ప్రతిసారి మాట్లాడితే 90 సీట్లు మావే అంటారు, తెలంగాణ ప్రజలు రేపు తీర్పు చెప్పబోతున్నారు చూడండని అన్నారు. హరీష్ రావు ఇది సిద్దిపేట కాదు ఖమ్మం రాజకీయంగా చైతన్యం కలిగిన



3లో

రేపే సోనియా సమక్షంలో తుమ్మలకు

# కాంగ్రెస్ తీర్థం

- లాంచనంగా కాంగ్రెస్ లో చేరనున్న మాజీ మంత్రి తుమ్మల
- ఆయన పోటీకి కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్
- రాష్ట్ర రాజకీయాలపై తుమ్మల చేరిక ప్రభావం
- ఖమ్మం జిల్లాలో 10 కి 10 సీట్లు గెలుస్తామంటున్న కాంగ్రెస్ నేతలు ..
- శుక్రవారం సాయంత్రం తుమ్మల నివాసానికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించిన ఠాక్రే, రేవంత్, భట్టి, పొంగులేటి
- కాంగ్రెస్ ఆహ్వానాన్ని అంగీకరించిన తుమ్మల

జర్నలిజం ముసుగులోని అసాంఘిక శక్తులపై..

# మరో ఉద్యమం



2లో

## టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ



**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 15, కెరటం న్యూస్**

పవిత్రమైన జర్నలిజం ముసుగులో పాత్రికేయ ప్రతి గౌరవాన్ని భంగం కలిగించే అసాంఘీక శక్తులకు తగిన గుణపాఠం చెప్పేందుకు మరో ఉద్యమం చేప్పటాల్సిన తరుణం అసన్నమైందని టియుడబ్ల్యు జె (ఐజెయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యుజె

పవిత్రమైన జర్నలిజాన్ని కాపాడుకుందాం

జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా అక్టోబర్ 2న ఆందోళనలు

అధికారంతో అంటగాకే యూనియన్లకు మనుగడ లేదు

# వైద్య ఆరోగ్య రంగంలో మానవ వనరుల కొరత ఉండొద్దు...

(మొదటిపేజీ తరువాయి..)

మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సీఎం కలల ప్రాజెక్ట్ అని, ఇది పూర్తయితే కాలంతో పనిలేకుండా, సాగర్ లో నీళ్లు రాకపోయినా 2 పంటలకు సాగునీరు అందుతుందని ఆయన అన్నారు. పాలేరు నియోజకవర్గానికి రూ. 125 కోట్ల ఎస్డిఎఫ్ నిధులు మంజూరు అయినట్లు, అట్టి నిధులతో గ్రామ గ్రామానికి సిసి రోడ్స్, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ భవనాలు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో డాక్టర్లు, నర్సుల కొరత ఉన్నట్లు, శిక్షణా నర్సులు చాలా తక్కువ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మేల్ నర్సింగ్ చేపట్టి, ప్రతి వైద్య కళాశాల కు అనుబంధంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటుచేదినట్లు ఆయన అన్నారు. పారా మెడికల్ కోర్సులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉంటే, తక్కువ ఫీజుతో అవకాశాలు వుంటాయని, పేదవాళ్లకు విద్య అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. నర్సింగ్, ఫిషరీస్, ఇంజనీరింగ్ కళాశాలలతో ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

కార్యక్రమంలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో విద్యకు సంబంధించి ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఆనాడు చదువుకునే పరిస్థితి కాక చదువు కొనే పరిస్థితి ఉండేదని, నేడు పరిస్థితి మారిందని తెలిపారు. అంగన్వాడీ నుండి ఉన్నత చదువులు అన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు. డబ్బు ఎక్కువ ఉందని చదువు ఆపొద్దని, డబ్బు లేదని చదువు ఆపొద్దని ఆయన తెలిపారు. ప్రతి పిల్లవాడు చదువుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఫిషరీస్, నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాలలతో నియోజకవర్గం విద్యారంగంలో మరింత ముందుకు వెళుతుందని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర రెడ్డి, తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్న కుమారి, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రం మీ జాగీరు కాదు

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లా ఆ విషయం గుర్తు పెట్టుకోవాలని అన్నారు. నువ్వు వచ్చి ప్రారంభోత్సవానికో, శంకుస్థాపనలకు వచ్చి పోతావ్ నీకేం తెలుసు ఇక్కడ రాజకీయమని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులు పోస్టులు ఖాళీగా ఉన్నాయి వాటిని భర్తీ చెయ్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హితవు పలికారు నీకు ఇచ్చిన ఉద్యోగాన్ని సరిగ్గా చెయ్. ఇష్టం వచ్చినట్లు మాట్లాడకు అని హెచ్చరించారు. ఖమ్మం రాజకీయం గురించి నీకెందుకు ఇక్కడ ఒక సీటు లేదు. నీతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు.

# జర్నలిజం ముసుగులోని అసాంఘీక శక్తులపై మరో ఉద్యమం

ఐజెయు జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ్తూ ఒక నాడు పోలీసులు అంటే భయపడే వారని ,ఇప్పుడు జర్నలిస్టుల అంటే భయపడే రోజులు వచ్చాయన్నారు.దీనికి ప్రధాన కారణం కొంతమంది అసాంఘీక శక్తులు మీడియా ముసుగు లో చేస్తున్న అరాచకాలు ప్రతినే నమ్ముకున్న నిజమైన జర్నలిస్టులకు అపవాదు వచ్చేవిధంగా తయారైందన్నారు.రెండు రోజుల క్రితం ఉమ్మడి సంగారెడ్డి జిల్లాలో 9మంది ముఠా జర్నలిస్టుల పేరుతో ఒక రైస్ మిల్లు యజమానిని బెదిరింపులకు గురిచేసిన సంఘటన జర్నలిస్టు ప్రతికే కళంకంగా మారిందన్నారు.ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో నిత్యం చోటుచేసుకుంటున్నాయని, ఇలాంటి అసాంఘీక శక్తులను నిరోదించకపోతే సమాజంలో జర్నలిజం ప్రతి మరింత భ్రష్టు పడే ప్రమాదం ఉందన్నారు.గతంలో ఒక ఊరు నుంచి జర్నలిస్ట్ పుట్టితే ఆ ఊరికి ఎంతో మెలు జరుగుతుందని ప్రజలంతా భావించే వారు కాని ఇప్పుడు జర్నలిస్టు వస్తున్నారంటే ప్రజలంతా పారిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.హైద్రాబాద్ లో గాని జిల్లా కేంద్రాల్లో గాని విలేఖర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటే నిర్వహకులు భయపడే పరిస్థితి నేడు దాపురించిందన్నారు.నిజమైన మీడియాను బ్రతికించేందుకు మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.కేవలం జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసమే కాదు మీడియా రంగాన్ని దెబ్బతే వాళ్ళపై కూడా ఉద్యమించకతప్పదన్నారు. పవిత్రమైన పాత్రికేయు ప్రతిని ఆగౌరవ పర్చే శక్తుల పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అనేక కార్యక్రమాలను తీసుకరావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.



**అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా ఆందోళనలు**

జర్నలిస్టుల హక్కులు,సమస్యలపై అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున దేశవ్యాప్తంగా ఆందోళన చేసేందుకు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునిచ్చిందని ఆరోజు తెలంగాణ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని విరాహాత్ అలీ పిలుపు నిచ్చారు పాత్రికేయులకు న్యాయస్ధానం అయిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఎత్తివేసేందుకు, వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టాలని పాట్నాలో జరిగిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో తీర్మాణం చేయడం జరిగిందన్నారు. జర్నలిజంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలనే ఉద్దేశ్యంతో రానున్న అక్టోబర్ 14న జాతీయ స్ధాయిలో మహిళ సదస్సును ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు.రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్ధలాలు పంపిణీ చేయాలని,హెల్త్ కార్డులు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఇటివల రాష్ట్ర కమిటి ఇచ్చిన పోస్టు కార్డు ఉద్యమానికి మంచి స్పందన లభించిందని సుమారు పదివేల పోస్టుకార్డులు ప్రగతి భవనం కు చేరాయన్నారు.త్వరలో మారోరూపంలో ఉద్యమకార్యచరణకు పిలుపు నివ్వడం జరుగుతుందన్నారు.ఇళ్ళ స్ధలాల విషయంలో స్దానిక ఎమ్మెల్యేలపై వత్తిడి పెంచాలని, వారి చొరవ వల్లనే సాధ్యం అవుతుందన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 2600మంది జర్నలిస్టులకు ఇళ్ళ స్ధలాలు,డబుల్ బెడ్ రూం ఇళ్ళు దక్కాయన్నారు.2018 వరకు జర్నలిస్ట్ హెల్త్ కార్డులు అద్భుతంగా పనిచేశాయని,ఆ తరువాత నుంచి కార్పోరేట్ ఆసుపత్రులు పట్టించుకోవడం లేదని అయితే త్వరలో ప్రభుత్వ ఉద్యోగులతోపాటు జర్నలిస్టులకు మెరుగైన నూతన హెల్త్ కార్డు విధానంను తీసుకరాబోతున్నారని ఈవిషయాన్ని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు తమ యూనియన్ ప్రతినిధి బ్రంధానికి హామి ఇచ్చారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఈ కొత్త స్కింను ప్రకటించే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు హైల్త్ స్క్రినింగ్ క్యాంపులు ప్రభుత్వం నిర్వహించబోతుందన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ విద్యా సంస్ధలో ఫీజు రాయితీ కోసం డి ఇ వోలతో సర్క్యులర్ ను జారీ చేయించడం కంటే ప్రభుత్వం నుంచి జి వో జారీ చేయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి పెంచుతామన్నారు.

అధికారంతో అంటగాకే యూనియన్లకు మనుగడ లేదు

అధికారంతో అంటకాగే ఏ ట్రేడ్ యూనియన్ అయినా,ఉద్యోగ సంఘాలు అయినా మనగడ సాగించలేవని ఆయన విరహాత్ అలీ అన్నారు.భజన సంఘాలు పదవుల కోసం ప్రాకులాడుతాయే తప్పా జర్నలిస్టుల హక్కుల కోసం కోట్లాడలేవన్నారు.60ఏళ్ళ చరిత్రలో తమ యూనియన్ కు పోరాటాలు,ఉద్యమాలు,త్యాగాల చరిత్ర ఉండే తప్ప ఏనాడూ కూడా ప్రభుత్వాలకు తొత్తులుగా ఉండలేదు,పదవులకోసం ప్రాదయేపడలేదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కొంతమంది దుర్భిదితో కొత్త దుకాణాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ పదవులకోసం సాకిలా పద్దారన్నారు.జర్నలిస్ట్ ప్రతిని నమ్ముకొని,సామాజీక స్పృహ కలిగిన 13వేల మంది సభ్యులు కలిగిన నిరంతరం పోరాటపటిమ కలిగిన టియుడబ్ల్యుజె గతంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగా ఎన్నో సంక్షేమపథకాలను సాధించుకున్నామన్నారు.భారత దేశంలోనే అత్యధిక స్దాయిలో జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘంగా మన యూనియన్ కు గుర్తింపు ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 50వేల మంది కి అక్రిడేషన్లు ఉంటే ఒక తెలుగు రాష్ట్రాల్లోనే 50వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లను సాధించన ఘనత కూడా తమ సంఘానికే దక్కుతుందన్నారు.30 ఏళ్ళ క్రితం పత్రికయజమానులు తమ పత్రికలో పనిచేసే విలేఖర్లను పాలేర్లకంటే హినంగా చూసే రోజుల్లో కనీసం పత్రిక నుంచి గుర్తింపు కార్డును జారీ చేయదానికి కూడా ఇస్టపడని రోజుల్లో గ్రామీణ విలేఖర్లను వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తించాలని అనాడు ఉద్యమించిన ఫలితంగానే 1996లో సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామీణ విలేఖర్లకు అక్రిడేషన్లు ఇవ్వడానికి అంగికరించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

గ్రామీణ విలేఖర్ల కోసం ఉద్యోగ భద్రత కోసం పోట్లాడి వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని తీసుకొచ్చిన చరిత్ర కూడా తమ యూనియన్ కే ఉందన్నారు. లేబర్ కోర్టు ద్వారా ఎంతో మంది మండల విలేఖర్లకు పత్రికయజమాన్యం ద్వారా నష్టపరిహారం ఇప్పించిన ఘనత తమదేనన్నారు.జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర రాజధానిలో ఐదువేల మంది జర్నలిస్టుతో గర్జించడంతో పాటు గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని విస్తరించి జంతర్ మంతర్ వద్ద భారీ వర్షంలో కూడా ధర్నా చేసి అనాటి ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై మొరపెట్టుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం ,కనీస మౌళిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం పోరాటాలు చేస్తుంటామని విరహాత్ అలీ ప్రకటించారు.

**హక్కుల కోసం పోరాడిందే ఐజేయునే : రాంనారాయణ**

రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనారాయణ మాట్లాడ్తూ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడి ఎన్నో విజయాలు సాధించిన టియుడబ్యుజె ఇళ్ళ స్ధలాల కోసం అదే పటిమతో ముందుకు వెళ్తుందన్నారు సమాజసేవలో నిమగ్నం అయిన జర్నలిస్టుల్లో అత్యధికులు నిరుపేద కుటుంబాల నుంచే విచ్చిన వారేనని వారికి తాము గొంతమ్మ కోర్కెలు కోరకుండా ఉండటానికి గూడును మాత్రమే కోరుకుంటున్నాయన్నారు.చాలా జిల్లాలో స్ధానిక ఎమ్మెల్యేలు,మంత్రులు ప్రత్యేక చోరవ తీసుకొని ఇళ్ళ స్ధలాలు ఇప్పించారని, ఈ జిల్లాలో కూడా ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలని కోరారు. స్ధానిక జర్నలిస్టులు కూడా స్ధానిక ఎమ్మెల్యేలపై వత్తిడి తీసుకరావాలని కోరారు. ఇప్పటికి మనం అందుకున్న ఫలాలు తమ యూనియన్ ఆధ్వర్యంలో సాధించికున్నవేనని ఆయన అన్నారు.

**టి జి ఎఫ్ నుంచి ఐజేయులో భారీ చేరికలు**

టిజెఫ్ ,ఇతర జర్నలిస్ట్ సంఘాల నుంచి పెద్ద ఎత్తున్న ఐజెయులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ సమక్షంలో చేరారు.ఇప్పటి వరకు టిజెఫ్ లో కీలకంగా పనిచేసి వారంతా ఖదీర్,దువ్వా సాగర్,కె.వి,పెంద్ర ఆంజయ్య,యాకేశ్ ,సంతోష్, నాగేందర్ రెడ్డి నేత్రత్వంలో వంద మంది ఐజెయులో చేరారు.ఈ సందర్బంగా కొత్తగా చేరిన వారికి సభ్యత్వ రశీదును అందజేసి కండువ కప్పి స్వాగతించారు. కొత్తగూడెం జిల్లా ఎబిఎన్ ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జ్ ,సీనియర్ టిజెఎఫ్ నాయకుడు పుసులూరి రవి.టిజెఎప్ సీనియర్ నాయకుడు,ఖమ్మం ఆంధ్రజ్యోతి స్టాప్ రిపోర్టర్ తాళ్ళూరి రమేశ్ పాటు సీనియర్ జర్నలిస్ట్ రాజేంద్ర ప్రసాద్,పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు దానకర్ణ, కొత్త గూడెం జిల్లా అక్రిడేషన్ కమిటి మెంబర్ ,ఎలక్రానిక్ మీడియా సెక్రటరీ, సిహెచ్ నర్సింహ్మరావు, అంజాద్ ,గోపి ,టిజెఫ్ కెమెరామెన్ అసోసియన్ జిల్లా కార్యదర్శి ఫయాజ్, ఉపాధ్యక్షులుఅయూబ్,శరత్, వివిధ మండలాలకు చెందిన దాదాపు 80మంది జర్నలిస్టులు ఐజెయు లో చేరారు.

టియుడబ్ల్యు జె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు అతిధులను వేధికపైకి ఆహ్వానించగా, హెచ్ జె యు అధ్యక్షులు శంకర్ గౌడ్,జాతీయ కౌన్సిల్ సభ్యులు రవీంధ్ర శేషు,రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,మాటేటి వేణుగోపాల్, సామినేని మురారీ,ఖాదర్ బాబా,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ,జఆంధ్రజ్యోతి జిల్లా ప్రతినిధి నల్లజాల వెంకట్రావ్ ,వి6ఖదీర్,దిశ సాగర్,జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దీన్, మామిడాల భూపాల్, కోశాధికారి అయ్యప్ప,ఎబిఎన్ శ్రీధర్, కెవి,జిల్లా కోశాధికారి శివానంద,నగర కమిటి అధ్యక్షులు మైసాపాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్,ఇతర జిల్లా నాయకులు తాళ్ళూరి మురళీ,జనార్ధన చారీ,నామ పురుషోత్తం, సత్యనారాయణ, మేడి రమేశ్,యాకేశ్ ,సంతోష్, రామక్రష్ణ, జిల్లాకమిటి సభ్యులు యోగి,పోలంపల్లి నాగేశ్వర్ రావు,తాతా శ్రీనివాసరావు,నాగిరెడ్డి,బహదూర్ ,నాగరాజు,సి హెచ్ రమేశ్,కెమెరా మెన్ అసోసియేషన్ అధ్యక్షులు అలస్యం అప్పారావు,ఫోటోగ్రాఫర్ అసోసియేన్ నుంచి కమటం శ్రీనివాస్,మహిళా ప్రతినిధి మధు లత పాల్గొన్నారు.

# రేపే సోనియా సమక్షంలో తుమ్మలకు కాంగ్రెస్ తీర్థం..

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్



ఖమ్మం జిల్లా రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. నిన్నమొన్నటివరకు సస్పెన్షన్ గా ఉన్న మాజీమంత్రి రాజకీయ దురంధరుడు తుమ్మల చేరిక వ్యవరానికి పోలిస్టాప్ పడింది. ఆయన శనివారం సాయంత్రం కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు అంగీకరించారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్యరావు ఠాక్రే , పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి , సీఎల్పీ నేత భట్టి విక్రమార్క , మాజీ ఎంపీ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో- చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సాయంత్రం హైద్రాబాద్ లోని తుమ్మల నివాసానికి వెళ్లి కాంగ్రెస్ లోకి రావాల్సిందిగా చేసిన విజ్ఞప్తికి తుమ్మల సానుకూలంగా స్పందించారు . ఖమ్మం జిల్లాలో ఆయన వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు పాలేరు నుంచి పోటీచేసేందుకు కాంగ్రెస్ అంగీకరించినట్లు సమాచారం%శా%అయితే తుమ్మల మాత్రం ఎలాంటి షరతులు లేకుండానే పార్టీలో చేరుతున్నట్లు చెపుతున్న పాలేరు లేదా ఖమ్మంలో పోటీ చేయించాలని ఆలోచనతో కాంగ్రెస్ ఉందని ప్రచారం జరిగింది..తుమ్మల చేరికతో ఖమ్మం జిల్లాలో తమకు 10 సీట్లు వస్తాయని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు . రేపు హైద్రాబాద్ తాజ్ కృష్ణ హెూటల్ లో జరిగే సీడబ్ల్యూసి సమావేశాలకు వస్తున్నా కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తుమ్మల చేరిక ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి..ఏదైనా కారణాలవల్ల రేపు చేరిక వాయిదా పెడితే ఆదివారం ఉదయం కచ్చితంగా ఉంటుందని సమాచారం రాష్ట్ర వ్యాపితమగా తుమ్మల చేరికపై ఉత్కటంత ఏర్పడిన నేపథ్యంలో దానికి తెర పడనుంది . తుమ్మలతో పాటు మరికొందరు ముఖ్య నేతలు కాంగ్రెస్ లో చేరతారని విశ్వసనీయ సమాచారం రేపు ఉదయం ప్రత్యేక ఫ్లైట్ లో సోనియా , రాహుల్ హైద్రాబాద్ చేరుకుంటారు ..తెలంగాణాలో త్వరలో జరుగనున్న నేప థ్యంలో హైద్రాబాద్ లో జరుగుతున్న సీడబ్ల్యూ సి సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది.

# విజయభేరిలో ఖమ్మం సత్తా చాటుదాం...



## సోనియమ్మకు నీరా'జనం' పలుకుదాం

### తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు

### పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కేసీఆర్ పునాదులు కదిలించే విజయభేరికి భారీగా తరలివెళ్లి సోనియమ్మకు నీరా'జనం' పలికి ఖమ్మం సత్తా చాటుదామని తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాల్లో భాగంగా ఈ నెల 17న హైదరాబాద్ లో నిర్వహించనున్న విజయభేరి భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ వస్తున్న సందర్భంలో సభకు భారీగా తరలివెళ్లి విజయవంతం చేయాలనే సద్దుదేశ్యంతో ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మువ్వా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కోసం చారిత్రక డిక్లరేషన్స్ ప్రకటించనున్న సోనియమ్మ సభకు మనమందరం వేలాదిగా తరలి వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సభకు ఒక్క రోజు ముందుగానే ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని నగరంలోని ఆయా డివిజన్లు, రఘునాథపాలెం మండలం లోని బాధ్యులకు సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పతనానికి ఈ సభ పునాదిగా మారనుందని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా సీఎం కేసీఆర్ పాలనపై ఇదే సభలో ఛార్జిషీట్లు విడుదల అవుతాయని తెలిపారు. సోనియాగాంధీ ప్రకటించే డిక్లరేషన్ అమలు గ్యారంటీ కార్డును ఇంటింటికి అందించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే పనులెంటో మనం వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కావున నియోజకవర్గంలోని ప్రతీ కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, అభిమాని ఈ సభకు రావాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ఎండీ ముస్తఫా, కొప్పెర ఉపేందర్, రామ్మూర్తి, తమ్మిన్ని నాగేశ్వరరావు, మియాభాయ్, ఇమామ్ భాయ్, నగర ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, ఎంపీటీసీ అశోక్, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, రమాదేవి ఉన్నారు.

# ఘనంగా మమత సిల్వర్ జూబ్లీ వేడుకలు





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మమత మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా కంబైన్డ్ యాన్యువల్ డే వేడుకలు మమత కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి.మమత వైద్య విద్యా సంస్థల ఫౌండర్ పువ్వాడ నాగేశ్వరరావు గారి 85వ పుట్టిన రోజు సందర్భంగా కళాశాల విద్యార్థుల నడుమ జరుపుకున్నారు.మమత వైద్య విద్యా సంస్థల చైర్మన్, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ఫౌండర్ పువ్వాడ నాగేశ్వర రావు గారు మాట్లాడారు..మమత మెడికల్ కాలేజీ ఆవిర్భావం నుండి వైద్య విద్యలో ఎక్కడ రాజీ లేకుండా స్థాపించిన నాటి నుండి వేల మంది అండర్ గ్రాడ్యుయేట్స్ , పోస్ట్ గ్రాడ్యుయేట్స్ లను సమాజంకు అందించిన ఘనత మమత కే దక్కిందన్నారు. సాంఘిక దురాచారమైన ర్యాగింగ్ కు వ్యతిరేకంగా ప్రతి ఏడాది మంచి ఫలితాలతో ప్రతి ఏడాది విజయవంతంగా వైద్య విద్యను పూర్తి చేస్తున్నారని అన్నారు. మమత సంస్థ వైద్య విద్యతో పాటు ప్రతి నిత్యం గ్రామీణ ప్రజల కోసం వైద్య విద్య మరియు ఆరోగ్య సంరక్షణలో భాగంగా అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తు, అనేక వినూత్న విధానాలతో వైద్యులను తయారు చేయడం మమత మెడికల్ కాలేజీ యొక్క లక్ష్యాలలో ఒకటని ఆయన అన్నారు. నేడు రాష్ట్రంలో వైద్య రంగంలో మమత ప్రత్యేక స్థానంను కైవసం చేసుకుంది, ముఖ్యంగా కొవిడ్ సమయంలో మమత ఆసుపత్రి అందించిన సేవలు అమోఘం అన్నారు. కోవిడ్ సమయంలో కోవిడ్ ప్రత్యేకం ఆసుపత్రిగా పని చేసిందని, మహమ్మారి కారణంగా అనేక మంది మనం ఆప్తులను కోల్పోయిన పరిస్థితులు బాధకరమన్నారు.1998లో స్థాపించి కేవలం 100 సీట్లతో ప్రారంభం కాగా 2003 లో తొలి బ్యాచ్ పస్ ఔట్ అయిందన్నారు. నేటి వరకు 20 (ఎంబీబీఎస్)బ్యాచ్ లకు గాను 2500 మంది, %ూ+% లో 18 బ్యాచ్ లకు గాను 1200 మంది వైద్యులను తయారు చేయడం గర్వంగా ఉందన్నారు. నేడు మొత్తం 23 వివిధ విభాగాల్లో ఎండీ, ఎం ఎస్, సూపర్ స్పెషాలిటీలలో వైద్య సేవలు అందిస్తున్నామన్నరు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హాన్నా మెమోరియల్ తరుపున మెమెంటోస్ ను వారు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్స్ పువ్వాడ నయన్, పువ్వాడ అపర్ణ, పువ్వాడ నరేన్, సాయి శిరిని, పెరుమాళ్ళ శ్రీలత, చైతన్య సాగర్, కాటా సత్యనారాయణ బాబ్జీ, కొత్తూరు ప్రభాకర్ రావు, ఎస్.జనార్ధన్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ అనిల్ కుమార్, డెంటల్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, నర్సింగ్ ప్రిన్సిపాల్ కృష్ణ తులసి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనురాధ, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా ముగిసిన క్రీడా పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేసిన ఎంఈఓ

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి



ఖమ్మం జిల్లా చింతకాని మండల స్థాయిలో జరిగిన పాఠశాలల క్రీడా పోటీలు శుక్రవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. పూర్తిగా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ క్రీడా పోటీలలో చింతకాని మండలానికి చెందిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అథ్లెటిక్స్ విభాగంలో సెయింట్ థెరిసాకు చెందిన విద్యార్థులకు పలు పతకాలు లభించాయి. శుక్రవారం జరిగిన ముగింపు వేడుకలలో విజేతలకు బహుమతులు అందజేశారు. సెప్టెంబర్ 13, 14, 15 తేదీలలో ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి హై స్కూల్ ప్రాంగణంలో జరిగిన మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో పలు పాఠశాల లకు చెందిన విద్యార్థులు బహుమతులు, మెడల్స్ అందుకున్నారు. రామకృష్ణాపురం సెయింట్ థెరీసాకు చెందిన మనీషా, అనిత శ్రీ, జస్టీనా అనే విద్యార్థులు అథ్లెటిక్స్ లో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ స్టీఫెన్, పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. పందిళ్ళపల్లి హైస్కూల్ ప్రాంగణంలో మూడు రోజులపాటు జరిగిన పాఠశాల క్రీడా పోటీలకు మండల వ్యాప్తంగా 16 పాఠశాలకు చెందిన విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. 13వ తేదీన బాలురకు, 14వ తేదీన బాలికలకు, 15వ తేదీన బాల బాలికలకు విడివిడిగా ఫైనల్ పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో మండల విద్యాశాఖ అధికారి శాంసన్, క్రీడా పోటీల కన్వీనర్ సరిత రాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, చింతకాని స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పోనాటి వెంకటేశ్వర్లు, అలవాల వీరభద్రం, మంగు రాజయ్య, రామకృష్ణాపురం పి ఈ టి వీరభద్రం, నేరడ పీఈటి హంసాలి, కొదమూరు పీఈటి భాగ్య, నాగులవంచ పీఈటీ సునీల్, ప్రొద్దుటూరు పి ఈ టి నవీన్, లచ్చగూడెం పిఈటి రాంబాబు, పలు ప్రైవేట్ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు. అనంతరం సెయింట్ తెరిసా స్కూల్ తరపున మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల పీఈటి దినేష్, రవికుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. పాఠశాలల క్రీడా పోటీల ముగింపు సందర్భంగా సెయింట్ థెరిస్సా ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ ను మండల అధికారులు శాలువా మొమెంటుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రదర్ సంతోష్ మాట్లాడుతూ సెయింట్ థెరిస్సా విద్యార్థులు నాణ్యమైన చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని అన్నారు.

# బాబు అరెస్ట్ పై బీఆర్ఎస్ నేతల ద్వంద వైఖరి

పక్క రాష్ట్రాల రాజకీయాలు మనకెందుకని మంత్రులు కేటీఆర్, హారీష్ రావు దాటవేత

నాలుగైదు రోజుల తర్వాత మంత్రి పువ్వాడ, సండ్ర, ఇతర బీఆర్ఎస్ నేతలు అరెస్ట్ అక్రమమని ప్రకటన

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో టీడీపీ అభిమానుల ఓట్లు కొల్లగొట్టేందుకు గులాబీల ఓటు రాజకీయం

చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ తో స్పష్టమైన ప్రకటన చేయించాలి

కాంగ్రెస్ పార్టీ నేతలు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య డిమాండ్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



చంద్రబాబు అరెస్ట్ పై గులాబీ పార్టీ నేతలు ఒక్కొక్కరూ ఒక్కో వైఖరి ప్రదర్శిస్తున్నారు. బాబు అరెస్ట్ అయిన సందర్భంలో మంత్రులు కేటీఆర్, హారీష్ రావులు ఇద్దరు పక్క రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలు.... రాజకీయాలు మనకెందుకు అని దాటవేశారు. అరెస్ట్ అయిన నాలుగైదు రోజులకు అంటే దొంగల పడ్డ ఆర్నెళ్లకు కుక్కలు మొరిగినట్లు ఉమ్మడి ఖమ్మంజిల్లా బీఆర్ఎస్ నేతలు బాబు అరెస్ట్ అక్రమమని ప్రకటనలు చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు, రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల ద్వంద వైఖరిని వ్యతిరేకిస్తు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ వివరాలు వారి మాటల్లోనే....

మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే సండ్ర, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, కార్పొరేషన్ మేయర్ నీరజ తదితర బీఆర్ఎస్ నేతలు తప్పుడు కేసులో బాబును ఇరికించారని, గవర్నర్ కు తెలియకుండా మాజీ ముఖ్యమంత్రిని ఎలా అరెస్ట్ చేస్తారనే లాంటి తాజా ప్రకటనలు చేస్తున్నారు. ఓ పార్టీ అన్నాక కొన్ని విధివిధానాలు ఉంటాయి. ఆ పార్టీలోని ప్రతి ఒక్కరూ వారి అధిష్టానం మాటకు కట్టుబడి ఉండాల్సిందే. కానీ బీఆర్ఎస్ అధిష్టానిదొ మాట... ఆ పార్టీ ఇతర నేతలది మరోమాటగా ఉంది. వారి అధిష్టానానికి బాబు పై లేని సానుభూతిని ఇక్కడ నేతలు ఎందుకు ఒలకబోస్తున్నారనే సందేహం ప్రతి ఒక్కరిలో కలగకమానదు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని టీడీపీ అభిమానుల ఓట్లు కొల్లగొట్టేందుకు గులాబీలు ఇక్కడ చేస్తున్న ఓటు రాజకీయంగా మనం అర్థం చేసుకోవచ్చు. నిజానికి ఈ వ్యవహారం పై చంద్రబాబు అరెస్ట్ అయిన కొన్ని గంటల్లోనే కాంగ్రెస్ పార్టీ తరుపున సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తన స్పష్టమైన వైఖరి ఎంటో చెప్పారు.... బాబు అరెస్ట్ ను ఖండించారు... ఓ నిబద్ధత కలిగిన పార్టీలోని నేతలుగా మా పార్టీ తరుపున భట్టి చేసిన ప్రకటనకే మేమంతా కట్టుబడి ఉన్నాం. అందుకే ఎక్కడ కూడా మేము వేరే ప్రకటన చేయలేదు.

అదేవిధంగా జిల్లాకు చెందిన మాజీ మంత్రి నేడో రేపో మా పార్టీలోకి వస్తారని మేము భావిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు కూడా వెంటనే బాబు అరెస్ట్ పై స్పందించి తన వైఖరిని తెలియజేశారు. కానీ చిత్తశుద్ధి లేని ఖమ్మం బీఆర్ఎస్ నేతలు వారి అధిష్టాన మాటను సైతం ధిక్కరించి జిల్లాలో ఓటు రాజకీయం మొదలెట్టారు.

ఇందులో విచిత్రమేంటంటే ఓటుకు నోటు కేసులో ముద్దాయి అయిన సండ్ర కారణంగా చంద్రబాబు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. ఇప్పుడు ఆయన కొనసాగుతున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆరే ఈ వ్యవహారానికి మూలకారకుడు. అలాంటి సండ్ర ఈ వ్యవహారంలో చంద్రబాబుకు అనుకూలంగా ప్రకటన చేయడం హాస్యస్పాదంగా ఉంది. పువ్వాడ, సండ్ర వారి పార్టీకి చెందిన ఇతర నేతలు అన్నట్లు చంద్రబాబు అరెస్ట్ అక్రమమే మేము వారి ప్రకటనకు వ్యతిరేకం కాదు....

కానీ ఈ ప్రకటన వీరు కాకుండా ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వారి పార్టీ అధినేత కేసీఆర్ లేదా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ నుంచి చేయించాలని డిమాండ్ చేస్తున్నాం.

## ఘనంగా పువ్వాడ ఉదయ్ నగర్ లో మాలల

# ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

### పాల్గొన్న గుంతేటి, పల్లా, లింగాల.

వనం నాగయ్య, కెరటం న్యూస్



రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ్ కుమార్ నగర్ లో మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో గుర్రం మనోజ్ భాగ్యరాజ్, కర్నే రాములు అధ్యక్షతన మాలల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల మహానాడు సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రం, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్, బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు పువ్వాడ ఉదయ్ కుమార్ నగర్ మాల సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుద్దేటి వీరభద్రయ్య మాట్లాడుతూ మాలలంతా చైతన్యవంతులై ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మాలలు గొప్ప పోరాట మల్లయోధులనీ అనేక చారిత్రాత్మక ఉద్యమాలు నిర్వహించారని మాలలంతా పోరాట పటిమ తో ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో పల్లా రాజశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని అనుసరించి ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని అంబేద్కర్ కల్పించిన హక్కుల పరిరక్షణ కై ఉద్యమించాలని కోరారు ఈ కార్యక్రమంలో లింగాల రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమ త్యాగాల ఫలితంగా మానవ హక్కులు అభివృద్ధి రిజర్వేషన్లు సాధించబడ్డాయని అంబేద్కర్ కోరుకున్న అభివృద్ధి ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని మాలలంతా ఐక్యతతో అన్ని వర్గాలను కలుపుకొని అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక చైతన్యానికి నవ సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తమ్మల్ల బాలరాజు, వడ్డేటి జనార్ధన్, మెట్టు నాగేశ్వరరావు, జంగపల్లి నూతనప్రసాద్ స్వాగతం పలకగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రధానోపాధ్యాయులు నాగటి ప్రసాదరావు, మాల మహానాడు జిల్లా నేతలు కామా ప్రభాకర్, ఎర్ర గంగాధర్, దాసరి శ్రీనివాస్, రోడ్డ శివయ్య, కొరివి దయానంద్, చింతల రవి, రాంబాబు, జర్నలిస్టు మోటపోతుల బాబురావు, సూర్య న్యూస్ రిపోర్టర్ పాగ యోనా తదితరులు మాలల ఐక్యత చైతన్యం గురించి ప్రసంగించారు.

## బోగాది రమా ప్రసున్నంబకు నివాళి అర్పించిన బాణోత్ మదన్ లాల్

వైరా, కెరటం న్యూస్



వైరా మునిసిపాలిటీ పరిధిలో ని 5 వార్డు అ వార్డు కౌన్సిలర్ మాది నేని సునీత ప్రసాద్ తల్లి బోగాది రమా ప్రసున్నబ వర్ధంతి సందర్భంగా అక్కడికి వెళ్ళిన వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్ రమాప్రసున్నంబ చిత్ర పంటకు పూల మాల వేసి నివాళి అర్పించారు,నివాళి అర్పించిన వారిలో,వనమా చిన్ని,భూమత క్రిష్ణా మూర్తి, ,మేదరమెట్ల రాము,,రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు,కీలారి కిరణ్ కుమార్,,దోంతేబోయన వెంకటేశ్వర్లు ,అదురి ప్రేమ్ కుమార్,మడుపల్లి క్రిష్ణా,నల్లగొండ నాని,మూల దుర్గా,బత్తుల లింగా రావు ,రెడ్డి,యలదండి బాబు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వస్తేనే

# సబ్బండ వర్గాలకు సంక్షేమం



### పెద్ద మండవ సభలో లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు

వనం నాగయ్య, కెరటం న్యూస్

మాయ మాటలతో కెసిఆర్ రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని విమర్శించారు. గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇచ్చింది, రేషన్ బియ్యం తో పాటు సరుకులు ఇచ్చామని అన్నారు. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం కాదు కదా కనీసం ఉన్న హౌసింగ్ డిపార్ట్మెంట్ నీ మూసేసాడని అన్నారు. పెరిగిన ఆదాయం పేదలకు అందాలి కానీ అన్ని పథకాల్లో కోతలు తప్ప అమలు శూన్యమని విమర్శించారు. గతంలోనే మేము 2 లక్షల రూపాయల తో బంగారు తల్లి పథకం చట్టబద్ధం చేశాం...కానీ నేడు కోతలతో కల్యాణలక్ష్మి, షాది ముబారక్ అంటున్నాడని విమర్శించారు. రైతులకు ఇచ్చే సబ్సిడీ తో విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పని ముట్లు, పంటల రాయితీ ఇలా అన్ని ఇచ్చాం కానీ వాటిని ఇవ్వకుండా రైతు బంధు అంటున్నాడని అన్నారు. కానీ కాంగ్రెస్ రాగానే ఇవ్వన్నీ ఇస్తూ, రైతు బంధు 15 వేలు ఎకరాకు ఇస్తాం, కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇస్తాం, కూలీలకు కూడా కూలీ బంధు 12 వేలు ఇస్తామని అన్నారు. అందరికీ ఇండ్లు,ఇళ్ళ స్థలాలు ఇస్తాం,5 లక్షల ఇండ్ల సహాయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇలా కెసిఆర్ చేసిన అమలు చేయలేని మోస పూరిత హామీలు ప్రజలకు వివరిస్తూ...రేపటి రోజున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కచ్చితంగా అమలు చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ లు ఇంటింటికీ తిరిగి వివరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కచ్చితంగా అమలు చేస్తుంది అని అన్నారు. గృహలక్ష్మి పేరిట మరొక మోసం చేయడానికి, మరోసారి మోసానికి తెరలేపిన కెసిఆర్ ను ప్రజలు నమ్మరని అన్నారు. రెండు పడకల ఇండ్లు అన్నాడు, 5 లక్షలు అన్నాడు, స్థలం ఉంటేనే ఆఖరికి 3 లక్షలు అంటున్నాడని ఎద్దేవా చేశారు. లికెసిఆర్ ను నమ్మి మీరు గృహలక్షి పేరిట ఇండ్లు నిర్మాణానికి పూనుకుంటే, కేవలం గుంటలే మిగులుతాయని తెలిపారు. మరో మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుంది ఏ ఊరులో కూడా ఇల్లు లేని వారు లేకుండా చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని అన్నారు.

# మధిర మున్సిపాలిటీలో విస్తృత పర్యటన చేసిన

# మల్లు నందిని విక్రమార్క



**బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకుంటున్న 100 కోట్లతో మధిర మున్సిపాలిటీ అభివృద్ధి అంతా ప్రకటనలకు కాగితాలకే పరిమితం**

**పట్టణంలో ఎక్కడ కానరాని అభివృద్ధి**

**మురికి కూపంగా మధిర మున్సిపాలిటీ**

**ఫ్యాషన్ షో లాగా సమీకృత మార్కెట్లో చెత్త సేకరించే బండ్లు**

**ప్రారంభోత్సవానికి పరిమితమైన ఎస్ బీ ఐ బ్యాంకు వద్ద మరుగుదొడ్లు**

**గత 30 రోజులుగా మిషన్ భగీరథ మరమ్మత్తుల పేరుతో మంచినీటి సరఫరా నిలిపివేత**

**మల్లు నందిని విక్రమార్క**

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర పట్టణంలో శుక్రవారం మధిర నియోజకవర్గం శాసనసభ్యులు, శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క పర్యటించారు. మధిర పట్టణంలో రైతు కూరగాయల మార్కెట్, సమీకృత కూరగాయల మార్కెట్ సందర్శించారు. కూరగాయల షాపు మహిళలు మల్లు నందిని విక్రమార్క గారికి తమ బాధలు విన్నవించుకున్నారు.. రైతు కూరగాయల మార్కెట్లో మున్సిపాలిటీ వారు కుళ్ళిన చెత్తని తీసుకు వెళ్ళటం లేదని, పరిసర ప్రాంతాల ఇళ్లవారు దుర్వాసన వస్తుందని తమ మీద కోపగించుకుంటున్నారని వాళ్ళ గోడు విన్నవించుకున్నారు.. సమీకృత కూరగాయల మార్కెట్ హడావిడిగా అసంపూర్తిగా నిర్మించి ఏదో అయిపోయిందని చేతులు దులుపుకున్నారని కనీసం మరుగుదొడ్లు నిర్మించలేదని మహిళలు తమకు బాధలు తెలియజేశారు.. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క గారు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం అని, 100 కోట్ల రూపాయల అభివృద్ధి చేశామంటున్న బిఆర్ఎస్ పార్టీ కేవలం అది కాగితాలకే పరిమితమైందని అన్నారు ఫ్యాషన్ షో లాగా సమీకృత మార్కెట్లో చెత్త సేకరించి బండ్లు ఏర్పాటు చేశారని కానీ వాటితో పట్టణంలో చెత్త సేకరించడం లేదని అన్నారు. చిరు వ్యాపారుల పొట్ట కొట్టి తూతూ మంత్రంగా ఎస్బిఐ బ్యాంకు వద్ద బడ్డి కోట్లు పెట్టుకొండి అన్నారని అక్కడ కనీస సౌకర్యాలు లేక నడవటానికి దారి లేక మట్టి కుప్పలు వేసి కరెంటు సౌకర్యం కూడా లేని స్థలంలో ఎలా షాపులు పెట్టుకుంటారని ప్రశ్నించారు.. ఎస్బిఐ బ్యాంక్ వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేశారని మూడు సంవత్సరాలుగా దాన్ని తాళాలు వేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని అన్నారు.. చిరు వ్యాపారులు రోడ్లమీద తోపుడుబండ్లతో వ్యాపారాలు చేసుకుంటూ ఉంటే మున్సిపాలిటీ వారు బెదిరించి వ్యాపారం చేసుకోకుండా అడ్డుకుంటున్నారని చెప్పుకొని మహిళలు కన్నీరు పర్యంతమయ్యారు.. మధిర పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మురుగు కాలువలు పూడికలు తీయక దుర్వాసన వెదజల్లుతుందని అది చూసి చలించి నందిని విక్రమార్క గారు కమిషనర్ గారికి ఫోన్ చేసి తెలిపిన సరైన స్పందన రాలేదని ఇదేనా మధిర మున్సిపాలిటీకి మీరు చేస్తున్న అభివృద్ధి అని ప్రశ్నించారు... డ్రైనేజీలు పొంగిపొర్లుతున్న పట్టించుకునే నాధుడు లేడు ఆన్నారు ఎక్కడ చూసినా డెంగు దోమలు ఉన్నాయని మధిర మున్సిపాలిటీలో డెంగ్యూ కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయని ఈ డెంగు జ్వరంతో మడుపల్లి గ్రామంలో బాలిక మరణించినా మున్సిపాలిటీ వారు స్పందించటం లేదన్నారు.. మండలంలో నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు లేక ప్రజలు అల్లాడుతున్నారు అన్నారు... ఈ సమస్యలు మధిర నియోజక వర్గ శ్యాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క మరియు కలెక్టర్ గారి దృష్టి కి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే లా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి, పారుపల్లి విజయ్ కుమార్, అన్నం కోటేశ్వరరావు, నిడమనూరు వంశీకృష్ణ, పత్తిపరపు సంగయ్య, కాంగ్రెస్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బోల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, ఆదిమూలం శ్రీనివాసరావు, గౌసుద్దీన్, షన్ను, మొహమ్మద్ రహీం, తలుపుల వెంకటేశ్వర్లు, మైలవరపు చక్రి, గుండె మెడ బాలాజీ, మోదుగు బాబు, కోట డేవిడ్, అదురీ శ్రీను,ఎస్ రామకృష్ణ, ఎర్రగుంట రమేష్, జాకీర్ హుస్సేన్, నూర్ మొహమ్మద్, అల్లాడి గోపాలరావు,అక్కిన పల్లి నాగేశ్వరరావు, ఎర్రగుంట కమలాకర్, సింగర్ వెంకట్ పాల్గొన్నారు.



# కేసీఆర్ నే నా దేవుడు

**కేసీఆర్ నా గుండెల్లో ఉన్నాడు**

**కేసీఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రి చేవడమే మనందరి కర్తవ్యం**

**కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపణి చేసిన ఎమ్మెల్యే రాములు నాయక్**

కర్నాటి భాస్కర్, కెరటం న్యూస్ ప్రతినిధి

పేదింట్లో పెళ్ళి అంటే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఎంతో భారమని ఆ భారాన్ని కేసీఆర్ తన భుజంపై వేసుకున్నారని వైరాఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శనివారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా తహసీల్ధార్ వి. సురేష్ మరియు మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ గారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి మార్గదర్శకంగా మారాయన్నారు. నాకు టికెట్ ఇవ్వనున్న బాధ లేదన్నారు. కేసీఆర్ గారే నాకు దేవుడని, ఆయన నా గుండెల్లో ఉన్నారన్నారు. కేసీఆర్ మాట నాకు బాటని, కేసీఆర్ ను మూడోసారి సీఎం చేసే మనమందరం సైనికుల్లా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల జీవనంలో మార్పుకు తప్పిస్తున్న నేత కేసీఆర్ అని కొనియాడారు. కమ్యూనిస్టుల కూడు, గూడు, గుడ్డ ప్రణాళికను కేసీఆర్ అమలు చేసి చూపుతున్నారన్నారు. తెలంగాణ ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలంటే కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. మోడీ వచ్చిన తెలంగాణలో నిలబడిన బీజేపీని ప్రజలు విశ్వసించరన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ వైరాతో కలుపుకోని 100 సీట్ల గెలుపుతో ప్రభుత్వ ఏర్పాటు ఖాయమన్నారు. కారేపల్లి మండలంలో 52 మంది లబ్ధిదారులకు రూ. 5206032 విలువైన చెక్‌లను 10 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 4,13500 విలువైన చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సొసైటీ దుగ్గినెని శ్రీనివాస్, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాస్, సంత ఆలయ అడ్డగోడ ఐలయ్య, సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బాణోత్ కుమార్, సర్పంచ్ లు మాలోత్ కిషోర్, అజ్మీర అరుణ భూక్యా రంగారావు, గుగులోత్ పద్మ, ఆదెర్ల స్రవంతి, కుర్సం సత్యనారాయణ, మౌనిక, బాణోత్ బన్సీలాల్, ఆదినారాయణ, బిజ్జ రాము, కల్తీ భద్రమ్మ, , శంకర్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, ఇమ్మడి రమాదేవి, బాణోత్ రమేష్, శంకర్, మూడ్ జ్యోతి, శివరాత్రి పార్వతి అచ్చయ్య, కో ఆప్షన్ ఎండి అనిఫ్, మండల మహిళ అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి, సోసైటీ డైరక్టర్లు తోటకూరి రాంబాబు, మర్సకట్ల రోషయ్య, దేగల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, నాయకులు అడపా పుల్లారావు, చెవుల చందు, బీసీ,మైనార్టీ సెల్ ల అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ పాషా, ఉపసర్పంచ్ భూక్య చాందిని, యువజన నాయకులు ఎర్రబెల్లి రఘు, బాణోత్ కోటి, గుగులోత్ హారు, వీరన్న(చక్రం), జాల సాంబ, కరణ్ సింగ్, అంగోత్ మత్రు, గుగులోత్ మంగ్య, కల్తీ అరుణ్, వాంకుడొత్ సక్ను, జర్పుల చందర్, గుగులోత్ రమేష్, సతీష్, తోగరు శ్రీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మమత రజతోత్సవ వేడుకకు భారీగా తరలివెళ్లిన టీఎన్జీవో ఉద్యోగులు

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్**

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

మమత వైద్య కళాశాల రజతోత్సవం,మమత ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు మరియు మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావు 85వ పుట్టిన రోజు వేడుకలో పాల్గొనేందుకు తరలిరావాలని పిలుపునివ్వడంతో భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. తొలుత అఫ్జల్ హసన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు విడిఓఎస్ కాలనిలో ఉన్న టీఎన్జీవో కార్యాలయం నుంచి బైక్ ర్యాలీగా మమత మెడికల్ కాలేజ్ కు ర్యాలీగా బయల్దేరి వెళ్ళారు... మమత కాలేజ్ ప్రాంగణంలో పువ్వాడ నాగేశ్వరరావు దంపతులను ఉద్యోగులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు... ఖమ్మం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి మరియు రజతోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను మరియు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లను మరియు ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజ్ రవిచంద్రలను అఫ్జల్ హసన్ ఆధ్వర్యంలో సహచర ఉద్యోగులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్ వీ ఎస్ సాగర్ ,న్యూ హౌస్ బిల్డింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీర నారాయణ ,టీఎన్జీవో జిల్లా ట్రెజరర్ భాగం పవన్,టౌన్ ,రఘునాథపాలెం ,రూరల్ ,వై రా ,అధ్యక్షులు నాగుల్ మీరా,సాయి శిరిణ్మయి ,వెంకటరెడ్డి ,శివస్వప్న ,సెక్రెటరీలు కట్ట నవీన్, సవర్జన్ పాల్ ,రవీందర్ రాజేష్ ,శ్యామ్ ,స్పోర్ట్స్ సెక్రెటరీ ఆర్.ఎన్.ప్రసాద్, మెడికల్ %డ%హెల్త్ ఫోరమ్ అధ్యక్షులు బుద్దా రామకృష్ణ,వైద్య ఆరోగ్యశాఖ ఫోరమ్ అధ్యక్షులు ఫిరంగి శ్రీను,ఇరిగేషన్ అధ్యక్ష,కార్యదర్శులు బాబా, నరేష్,వేటర్నిటీ ఫోరం వెంకటేశ్వర్లు,నరేష్,ఐసీ డీ ఎస్ కత్తులరవి ,డిగ్రీకాలేజీ గులాం అఫ్జల్ ,రాజు ,ఇరిగేషన్ మైంటెనెన్సు వెంకటి ,రమణా రెడ్డి , మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి,ఈ ,స్వప్న,,ఏజ్యోతి,సరోజినీ ,ఆఖ్లిల ,విజయకుమారి ,, తదితరులు పాల్గొన్నారు.